నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలి..

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి



నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ ఉమ్మడి గండీడ్ మండలం మండల అధ్యక్షులుపెంట్యా నాయక్, బిక్షపతి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,మాజీజడ్పీటీసీ లక్ష్మీ,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మే1 న శ్రీశ్రీ మేడే కవి సమ్మేళనానికి ఆహ్వానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని (మేడే), శ్రీశ్రీ జయంతి పురస్కరించుకొని మే 1న తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాహితి కోశాధికారి శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం న్యూటౌన్ లో గల వాగ్దేవి జూనియర్ కళాశాలలో మే 1న 4 గంటలకు ఈ కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. ముఖ్య అతిథి, వక్తగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్ధన్ పాల్గొననున్నారు. అలాగే ఆత్మీయ అతి థులుగా ఆర్. రామ్ రెడ్డి, వాగ్దేవి జూనియర్ కళాశాల నిర్వాహకులు విజేత వెంకట్ రెడ్డి, కవి సమ్మేళన నిర్వ హణ నిర్వహణ కొప్పోలు యాదయ్య, తెలంగాణ సాహితి ప్రధాన కార్యదర్శి, ఆహ్వానం ఆర్. ప్రమోద్ కుమార్, ప్రచార కార్యదర్శి, తెలంగాణ సాహితి , వందన సమర్పణ ఎండి ఖాజా మైనద్దీన్, అధ్యక్షులు తెలంగాణ సాహితి, సమన్వయం బి. కాళిదాసు, కార్యదర్శి, తెలంగాణ సాహితి, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన పాల్గొంటారని తెలిపారు .కవిత గానం చేసేందుకు కవయిత్రులు కవులను సాదరంగా ఆహ్వానిస్తున్నాము. కావున కవయిత్రులు, కవులు, కవితా హృదయులు పాల్గొని విజయం వంతం చేయాలని కోరారు.

మహబూబ్ నగర్ ఎంపీ పోటీలో బరిలో 31 మంది అభ్యర్థులు : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల బరిలో 31 మంది అభ్యర్థులు ఉన్నట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. మంగళవారం 4 మంది అభ్యర్థులు నామినేషన్ల ఉప సంహరించుకున్నట్లు వారు తెలి పారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29 రోజున 35 మంది అభ్యర్థులలో నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల బరిలో 31 మంది పోటీలో ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, షెవాంగ్ గ్యాచో భూటియా పాల్గొన్నారని తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో మహ్మద్ ఇంతియాజ్ -ఇండిపెండెంట్ అభ్యర్థి,. మహ్మద్ అబ్దుల్ రహీం - ఇండిపెండెంట్ అభ్యర్థి, శ్రీకాంత్ పిల్లెల-ఇండిపెండెంట్ కె. జంగయ్య - ఇండిపెండెంట్ ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మహ బూబ్‌నగర్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ షెవాంగ్ గ్యాచో భూటియా,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

మేడే ను జయప్రదం చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మేడే ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. వాటర్ ఫిట్టింగ్ అసోసియేషన్ ఆఫీసులో సోమవారం మేడే కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 138వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాలు ,కార్మిక వాడల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో ఎర్రజెండా ఎగురవేసి కార్మిక వర్గానికి మేడే విశిష్టతను వివరించాలని ఆయన కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.138 సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మిక వర్గం వీరోచితంగా పోరాటం చేసి ఎనిమిది గంటల పని సాధించుకున్న రోజని. ఆ రోజునే ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరపాలని నిర్ణయించారని తెలిపారు.ఆనాటి నుంచి మేడే ను ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారని తెలిపారు.బీజేపీ ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచడనీ, కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపాడన్నారు.అందుకే మోడీ బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. కార్యక్రమంలో ప్లంబర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ముక్తారాన్, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వరదగాలన్న, టైల్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి చంటి ,పెయింటర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి సూరి, జాఫర్లు ,నజీర్, సత్యం ,మోహన్ రావు ,జాంగిర్, సుల్తాన్ బిగ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించాలి : డీఐఈఓ



నవతెలంగాణ.. మహబూబ్ నగర్

ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థుల పరీక్ష ఫీజు సకాలంలో చెల్లించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లకు సమావేశం నిర్వహి ంచారు. ఇంటర్ కళాశాలల్లో ఫలితాల పెంపు, కళాశాలల్లో మౌళిక సదు పాయాల కల్పన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కళాశాలల్లో ఫీజుల చెల్లింపు ప్రక్రియను వేగ వంతం చేయాలని, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు వచ్చే నెల 2 వ తేదీలోగా పరీక్ష ఫీజులు చెల్లించాలన్నారు. ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు కళాశాలల్లో ఉత్తీర్ణత పెంపు కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఒకటి లేదా రెండు సబ్జెక్టుల్లో ఫెయిలైన విద్యార్థులకు తగ్ రీతిలో తరగతులు నిర్వహించాలని అన్నారు. ఫెయిలైన విద్యార్థులతో పాటు ఇంప్రూవ్ మెంట్ పరీక్షలు రాసే విద్యార్థులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల ద్వారా ఫీజులు చెల్లించాలని అన్నారు. వచ్చే నెల 24 నుండి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 15 కళాశాలల ప్రిన్సిపాళ్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవకల్పనల ఆధారంగా మత్స్య పరిశ్రమ ఉత్పాదకతకు ఉజ్వల భవిష్యత్తు



మహబూబ్‌నగర్ : నవకల్పనల ఆధారంగా మత్స్య పరిశ్రమ ఉత్పాదకతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని పాలమూరు యూని వర్సిటీ ఇంచార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ డాక్టర్ డి మధు సూదన్‌రెడ్డి అన్నారు. సోమ వారం ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారతదేశ స్థిరమైన అభివృద్ధి కోసం మత్స్య సాగు ప్రాసెసింగ్, మార్కెటింగ్ లో ఆవిష్కరణలు అను అంశంపై జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలమూరు యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి నేషనల్ సెమినార్ కు సంబంధించిన సావనీర్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల మంది ప్రజలు ఆర్థికంగా మత్స్య సంపదపై ఆధారపడి ఉన్నారు. తీరప్రాంత చేపలు పెంపకం మరియు ఆక్వా కల్చర్ ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు మరియు తీర ప్రాంత మానవ జనాభాలో ఎక్కువ మందికి ఉద్యోగాలు జీవనోపాధిని సృష్టిస్తాయి చేపలలో ప్రోటీన్లు పుష్కలంగా ఉండి రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి డి రాధా రోహిణి అసిస్టెంట్ డైరెక్టర్,జిల్లా మత్స్య పరిశ్రమ అధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగం తర్వాత మత్స్య పరిశ్రమకే అధిక ప్రోత్సాహానిస్తుంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ ,టెక్నికల్ సెషన్ టూ లో రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ భాను ప్రకాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్, టెక్నికల్ సెషన్ 3లో రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఎం రాజశేఖర్,అసిస్టెంట్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాద గంగాధర్, అమీనా ముంతాజ్, కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి, కోఆర్డినేటర్ ఆర్ లావణ్య, సెమినార్ కన్వీనర్ ,జంతుశాస్త్ర విభాగపతి జి స్వాతి, జంతుశాస్త్ర అధ్యాపకులుడాక్టర్‌సి.హెచ్‌శివప్రసాద్, వెంకట రమణమూర్తి, నసీం భాను, శ్రీలత, వర్ధిని ప్రియా, ఆసియా బేగం , నాగలింగం, టెక్నికల్ సపోర్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాదు.. బీజేపీ ప్రభుత్వాన్నే మార్చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ జిల్లాల సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ వనపర్తి : దేశంలో మార్చాల్సింది రాజ్యాంగాన్ని కాదని... కుల మతాల మధ్య దూరాన్ని పెంచి ఓట్లను రాబట్టాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని మార్చాల్సిన అవసరం ఏర్పడిందని జాన్ వెస్లీ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వనపర్తి ,నాగర్ కర్నూల్ ,జోగులంబ గద్వాల జిల్లాల సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జాన్‌వెస్లీ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ముందుగా జాన్‌వెస్లీ,ఎస్.వీరయ్యలు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమంగా హిందూ ముస్లింల మధ్య దూరం పెంచి ఓట్ల రూపంలో లబ్ది పొందాలని చూస్తుందన్నారు. దేశంలోని కార్మిక సంఘాలకు శ్రామిక వర్గాలకు సంఘాలు పెట్టుకునే హక్కును రద్దు చేసిందన్నారు. రైతులకు భూమిని దూరం చేసే కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు. ఉపాధిహామీ చట్టం కింద పనిచేసే కూలీలకు వంద నుంచి 200 దినాలకు పనులు కల్పించాలని ఉద్యమాలు చేస్తుంటే అణచివేస్తుంది అన్నారు. శ్రామిక కార్మిక వర్గాలకు బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను అమ్మతోందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు హక్కులను దూరం చేస్తుందన్నారు.భూములను దూరం చేసే క్రమంలోనే మణుగూరులో జరిగిన ఘటన చోటు చేసుకుందని గుర్తు చేశారు.మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారాలకు గురిచేసి మానసికంగా భౌతికంగా ఎన్నడూ లేని విధంగా దాడులు చేయిస్తుందన్నారు. సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. బడ్జెట్ ఇతర బిల్లులపై పార్లమెంటులో చర్చలు జరపడం లేదన్నారు. బిల్లులపై చర్చించిన ఇండియా కూటమి మిత్ర పక్షాల ఎంపీలను 146 మందిని సస్పెండ్ చేసిందన్నారు. దేశంలో మీడియాకు స్వేచ్ఛకు లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నది రాసిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిందన్నారు. పూర్తిగా దేశ చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి లౌకికత్వానికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని నడిపిస్తోందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు తొలగిస్తామని మధువాదాన్ని అమలు చేస్తామని మోడీ మంత్రివర్గం బీజేపీ నాయకులు శపథం చేస్తున్నారన్నారు. ఒకే దేశం ఒకే భాష ఒకే చట్టం ఒకే పార్టీ ఒకే నాయకుడు అన్న రీతిలో బీజేపీ ఆర్ఎస్ఎస్ కుట్రలను ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా మతోన్మాద బిజెపిని బొంద పెడతామని అన్నారు. దేశంలో కార్మిక, శ్రామిక, మహిళ, విద్యార్థి రంగాలకు అండగా ఉంటూ సామాజిక న్యాయం కోసం పనిచేస్తుందని, బిజెపి మతోన్మాద శక్తుల నడి నెత్తిన కాలు పెట్టి తొక్కుతామన్నారు. ఊరు ఊరంతా ఏకమై ఎర్రజెండా పట్టుకునే వ్యక్తి ఒక్కడుంటే విజయం సాధిస్తామన్నారు.బీజేపీ ప్రభుత్వంలో మహిత మైనార్టీలపై బుల్డోజర్లతో దాడి చేస్తుంటే సీపీఐ(ఎం) నాయకురాలు బృందాకరత్ ఒక్కరే ఎర్రజెండా పార్టీ ఎదురు తిరిగారని గుర్తు చేశారు. బీజేపీని ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులైన ఇండియా కూటమి పార్టీలను గెలిపించేందుకు సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు రమణ, కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శులు ఎం డి జబ్బార్, పర్వతాలు, వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, బాల్ రెడ్డి, గోపి, ఐద్వా నాయకులు, కందికొండ గీత, ఏ లక్ష్మి మూడు జిల్లాలకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు, వనపర్తి కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దేశంలో పేదలకు న్యాయం జరగాలి

రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు



రాష్ట్రంలో దేశంలో పేదలకు న్యాయం జరగాలని లక్ష్యంతో ముందుకెళుతున్న సీపీఐ(ఎం) నాయకులే తమకు స్ఫూర్తిని, ఇలాంటి మిత్రపక్షాలైన సీపీఐ(ఎం)తో కలిసి పనిచేయడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. దేశాన్ని బీజేపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుం దన్నారు. కులం మతం ఆధారంగా బీజేపీ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడు తుందన్నారు.ఈసారి బీజేపీ అధికారంలోకి వస్తే 100 శాతం రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసమే ఇండియా కూటమిని బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.బీజేపీ మతతత్వ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలన్నారు. ఓటమి భయంతో బీజేపీ రాముడు అక్షింతలు అంటూ ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగు తున్నారన్నారు. ఈ అక్షంతలు నిరుద్యోగం, పేదరికం, కుల నిర్మూలన సాధిస్తాయా అని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరితమైన హామీలను నమ్మవద్దని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. 2004లో సోనియాగాంధీ 2009లో రాహుల్ గాంధీలు ప్రధాని అయ్యే అవకాశం డాక్టర్ మన్మోహన్ సింగ్ ను ప్రధాన మంత్రిని చేసి లౌకిక ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారన్నారు. ఎన్నికల అనంతరం కూడా మిత్రపక్షాల కూటమి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సెక్యులర్ సోషలిజం వ్యవస్థలకు బీజేపీ తూట్లు



దేశంలో ఉన్న సెక్యులర్ సోషలిజం వ్యవస్థలకు బీజేపీ తూట్లు పొడిచిందన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన రాహుల్ గాంధీ పోరాటానికి సీపీఐ(ఎం) అధినాయకులైన సీతారాం ఏచూరి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వచ్చారన్నారు. ప్రజా సమస్యలపై గల మెత్తిన రాహుల్ కు కాంగ్రెస్‌కు మద్దతుగా డైరెక్ట్ గానే మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు.ఇండియా కూటమిలో ప్రముఖ పాత్ర వహించేది సీపీఐ(ఎం) కాంగ్రెస్ పార్టీలేనన్నారు. 2004లో కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) మద్దతుతో ఉపాధి హామీ బిల్లు సాధించామన్నారు. తుక్కుగూడ లో జరిగిన సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ సీపీఐ(ఎం) బలంతోనే దినసరి కూలీలకు 200 నుంచి 400 పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. మధ్యాహ్నం భోజనం వర్కర్ లందరికీ ఇప్పుడున్న జీతాలన్నీ రెట్టింపు చేస్తామని రాహుల్ మాటిచ్చారన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్షాల బలంతోనే బ్యాంకులను జాతీయకరణ చేశాయని,ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సాధించాలని తెలిపారు.పదవుల కోసం కాకుండా సెక్యులరిజం కోసం సీపీఐ(ఎం) కాంగ్రెస్లో పనిచేస్తున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ ని అమలు చేస్తుందని, ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సామాజిక న్యాయం జరగాలని సమాజంతో మార్పు రావాలని తాను ఆశించి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని డాక్టర్ మల్లు రవి చెప్పారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి

మల్లు రవిని బంపర్ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే మెఘారెడ్డి



బీజేపీ ప్రభుత్వం దేశంలో చేసిన అభివద్ధి ఏమి కనిపించక, రాముడు అక్షింతల పేరుతో ఓట్లను రాబట్టాలని చూస్తుందన్నారు. సీపీఐ(ఎం) వామపక్షాల మద్దతు ఉంటే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. వనపర్తి నియోజక వర్గంలోనూ టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమాలు, అన్యాయాలు జరిగాయని, వాటన్నింటినీ ఒక్కొ కృటిగా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి బంపర్ మెజార్టీ ఇచ్చి గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) నాయకులు కార్యాలయం కర్తలపై ఉందని భావిస్తున్నానన్నారు. బిజెపి కుట్రలను అర్థం చేసుకొని కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

బీజేపీని ఓడించండి ...ఇండియా కూటమిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

బీజేపీని ఓడించి.. ఇండియా కూటమి గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పదేళ్ల కాలంలో బీజేపీ పాలన అన్ని రకాల ప్రజానీకానికి తీవ్ర నష్టం కలిగించిందన్నారు. రైతు, కూలీలు, పారిశ్రామిక కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు అనేక కష్టనష్టాల గురయ్యారని .బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక సూత్రాలను ప్రజాస్వామ్య హక్కులను రక్షించాలని .రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని 50% అధిక ధరకు అమ్ముకునే హక్కును అమలు పరచాలని. కార్మికుల కనీస వేతనం నెలకి 26000 చెల్లించాలని .ఉచిత ఆరోగ్య రక్షణ కల్పించాలని, ప్రైవేట్ ఆరోగ్య బీమా పథకాలు రద్దు చేయాలని. ప్రజారోగ్యానికి కేంద్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని. పార్లమెంటు అసెంబ్లీలో మహిళలకు మూడోవంతు రిజర్వేషన్ కల్పించాలన్నారు.2020 నూతన విద్యా విధానం రద్దు చేయాలని పనిచేసే హక్కులు రాజ్యాంగబద్ధ హక్కుగా గుర్తించాలని. వృద్ధులకు నెలకు కనీసం 6000 చెల్లించాలన్నారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించకూడదన్నారు..ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాల్లో విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ధనికులకు కార్పొరేట్ల పై పన్నులు పెంచాలని. అత్యంత ధనుకులపై సంపద పన్ను అమలు పరచాలని. బీజేపీని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ, చంద్రకాంత్, జిల్లా నాయకులు కడియాల మోహన్, రాజ్ కుమార్, ప్రశాంత్ ,సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కవులు రచయితలపై ఏబీవీపీ దాడిని అందరూ ఖండించాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వరంగల్ జిల్లా కాకతీయ విశ్వవిద్యాలయంలో కవులు రచయితలపై ఏబీవీపీ దాడిని అందరూ ఖండించాలని జిల్లా కార్యదర్శి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ సెక్యూలర్ రైటర్స్ ఫోరం సముహ రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తుండగా, సదస్సులో ఈ అనేక అంశాలపై చర్చలు జరుగుతున్న సందర్భంలో హాల్ లోపలికి ఎబీవీపికి చెందిన వారు వెళ్ళి బ్యానర్ చింపి, సభను అడ్డుకోని డా: పసునూరి రవీందర్, ప్రొఫసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షఉపీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై దాడి చేశారు. ఈ దాడిని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఖండిస్తుంది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, దాడి చేసిన ఏబీవీపి నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. దాడి చేయడమే కాదు అక్కడ ఉన్న మహిళలపై అనుచీతంగా వ్యవరించారు. తెలంగాణ రాష్ట్రంలో యూనివర్శిటీలో విద్యార్థి సంఘం పేరుతో ఎబీవీపీ అరాచాకాలు చేస్తోంది.మొన్న సంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, నిన్న హెచ్‌సియులో .. నేడు వరంగల్ లో కవులు ,రచయితలపై ఏబీవీపీ దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు. రచయితలు, కవుల మీద భౌతిక దాడులు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందు,శ్రీనాథ్,సాయి,దాస్తప్ప,జఫర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా...

- అటువైపే చూడని అధికారు..

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలంలోని అన్నారెడ్డిపల్లి, ధర్మాపూర్, రంగారెడ్డిపల్లి, లింగాయ పల్లివాగు, ఫిల్టర్ ఇసుక స్థావరాల నుండి రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణాయథేచ్ఛగా సాగుతున్న అడ్డుకట్ట పడటం లేదు.ట్రాక్టర్లతో వాగుల్లోని ఇసుకను తరలించి అక్రమార్కులు సొమ్ము చేసు కుంటున్నారు.దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిపడుతోంది.మరోవైపు జనానికి మాత్రం చుట్టూ ఇసుక ఉన్న గ్రామాల్లో ఇల్లు నిర్మాణానికి ఇసుక అందలేక పోతుంది.ఇసుక కావాలంటే దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవలసిన పోలీస్, రెవెన్యూ అధికారులే చూసి చూడనట్లు వ్యవహరించడంతో రాత్రి వేళల్లో ఇసుక దందా జోరుగా సాగుతోంది. ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేసి తెల్లారేసరికి ఏమీ జరగనట్లే ఉండటం ఈ దందాలో నయా పంథా.దీనికి తోడు అధికారుల అండ దండలు ఉండడంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. ఇంత జరు గుతున్న రెవెన్యూ,మైనింగ్,





పోలీస్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శ లున్నాయి. వ్యాపారానికి అడ్డు పడ కుండా అధికారులకు ఇసుక వ్యాపా రులు భారీగా ముడుపులు ముట్ట జెప్పు తున్నట్లు విశ్వసనీయ సమా చారం. వాగులలో ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడు గంటు తున్నాయని రైతులు వాపోతు న్నారు.



మళ్లీ ఊపందుకున్న ఇసుక అక్రమ రవాణా..

ఇసుక దందా మళ్లీ ఊపందుకుంటోంది.రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో వాగు నుండి ఇసుకను తరలి స్తున్నారు. గత రెండు మూడు నెలల క్రితం ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి, ఫిల్టర్ ఇసుక స్థావరాలను ధ్వంసం చేసి, వాహనాలను సీజ్ చేసి, వాహనాలకు భారీ జరిమానాలు విధించడంతో వెనక్కి తగ్గిన వ్యాపారులు మళ్లీ ఇప్పుడు రెచ్చిపోతున్నారు.గత రెండు మూడు రోజులుగా మండలంలో రాత్రి వేళల్లో జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని విశ్వసనీయ సమాచారం.

పట్టించుకోని అధికారులు..

ఇసుక తరలింపు యదేచ్ఛగా జరుగుతున్న

అనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పేరుతో మరికొందరు.. పట్టపగలే దోచుకుపోయేది మరికొందరు..రాత్రి వేళల్లో దొంగతనంగా దోచుకెళ్లేవారు ఇంకొందరు.. మార్గాలు ఏవైనా ఉమ్మడి గండీడ్ మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది.ఇసుక కనిపిస్తే చాలు తోడేస్తున్నారు.అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

పోలీసులు,రెవెన్యూ అధి కారులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వం ఒకవైపు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసిన కొందరు అధికారులు పట్టించు కోకపోవడం చర్చనీ యాంశంగా మారుతుంది. ఇంత నిర్లక్ష్యంగా వ్యవ హరించడానికి కారణం రోజువారీ మామూళ్లనే ప్రచారం జరుగుతుంది.రోజు ట్రాక్టర్ నుండి 2500 నుంచి 3000 వరకు మామూళ్లు ఇస్తున్నట్లు కొందరు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.


చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం..

ఇసుక అక్రమ రవాణా మా దృష్టికి రాలేదని,ఇసుక అక్రమ రవాణా చేస్తే,చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్సై శేఖర్ రెడ్డి
మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్

తాగునీటికి కటకట

- ఆగిపోయిన మిషన్ భగీరథ నీళ్లు
- అయోమయంలో గ్రామాల ప్రజలు
- అడుగంటిపోయిన బోరు బావులు



నవతెలంగాణ - బాలానగర్

గత నెల రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్ల ఆగిపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. బోరుబావులు అడుగంటి పోవటంతో మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో రోజుకు ఐదు నిమిషాలు మాత్రమే నీరు వదులుతున్నారు. ఐదు నిమిషాలలో ఐదు బిందెలు మాత్రమే వస్తున్నాయని గ్రామీణ ప్రాంతాల ప్రజలు తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం త్రాగునీటి కోసం కృష్ణా నది నుండి మిషన్ భగీరథ నీళ్ల పల్లె ప్రాంతాలకు చేర్చినారు. ప్రతి గిరిజన తండాలలో గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు ఏర్పాటు చేశారు. గతంలో పుష్కలంగా వచ్చిన కృష్ణానది నీళ్ల ఇప్పుడు రాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారు.ఇప్పటికైనా ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు. గ్రామ కార్యదర్శులు అధికారులు ట్యాంకర్ల ద్వారా వాడవాడల్లో నీటిని సర్ఫరాజ చేయాల్సిందిగా కోరుతున్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణం పదవ వార్డు నాగవరం కు చెందిన నాయి బ్రాహ్మణ జిల్లా సంఘం మాజీ అధ్యక్షుడు అశ్విని సత్యం తల్లి అశ్విని పుల్లమ్మ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పుల్లమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, నాయి బ్రాహ్మణ జిల్లా సంఘం అధ్యక్షులు మోహన్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ముంబై మన్నెంకొండ, శేఖర్ రెడ్డి, నందిమల్ల చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభం



వనపర్తి :లక్ష్మీనరసింహ యోగానంద స్వామివారి 125వ ఆరాధన సహిత సప్తమ - మహోత్సవ సందర్భంగా ఖిల్లా ఘనపురం మండలం సోలీపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే వృషభరాజాల బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొంటుందని, ఈ పోటీలతో ప్రతి ఒక్కరిలో పట్టుదల పెరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ముందరి తండా ప్రస్తుత మాజీ సర్పంచ్ జయంతి శంకర్, గట్లఖానాపురం ఎంపీటీసీ దామోదర్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, , కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ ఫ్రీ జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దాలి

- జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ యం. నగేష్



నవతెలంగాణ : వనపర్తి

లైన్ డిపార్ట్మెంట్ లు అన్ని సమన్వయంతో పని చేస్తూ వనపర్తి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దుదామని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ యం. నగేష్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం ఐ డిఒసి. లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న నియంత్రణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల పై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ విస్తీర్ణాధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఆబ్కారీ, పోలీస్ శాఖ వారు గట్టి నిఘా పెట్టాలని, మెడికల్ షాపుల్లో నిషేధిత మందుల అమ్మకం జరగకుండా వైద్య శాఖ పర్యవేక్షణ చేయాలనిసూచించారు.అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, ఆర్డీఓ పద్మావతి, వైద్య అధికారి జయచంద్ర మోహన్, విద్యా శాఖ తరపున విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ : వీపనగండ్ల

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీబీ జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం లకు, వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా టీబీ జిల్లా ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో ఎండలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు బయట తిరగకుండా ఉదయం సాయంత్రం వేళలో తమ పనులను చేసుకోవాలని సూచించారు. వేసవిలో సంభవించే వ్యాధుల పట్ల గ్రామాలల్లో వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ వైద్య సిబ్బంది, సూపర్వైజర్, ఈ నెలలో తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు చే కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ - పెబ్బేరు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరపున ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం కర్నూలు జిల్లా కోడుమూరు అంసెంబ్లీ నియోజకవర్గంలో గూడూరు మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్ రామన్ గౌడ్ తెలిపారు. చంద్రబాబుతో కలసి తను ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారం కోసం రూపొందించిన " తిరగబడదాం, తరిమికొడదాం" కరపత్రం చంద్రబాబు చే ఆవిష్కరించడం జరినట్లు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ తెలిపారు ఈ కరపత్రంలో 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి అలాగే 2019 నుండి 2024 ప్రస్తుతం వరకు వై.ఎస్.ఆర్.సి.పి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నా అరచపరిపాలను పొందపరచడం జరిగిందని రామన్ గౌడ్ చెప్పారు ఈ కరపత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేస్తున్నందుకు నారా చంద్రబాబునాయుడు అభినందించడం జరిందని రామన్ గౌడ్ చెప్పారు ఈ కార్యక్రమంలో నాయకులు బడెపల్లి రాజు గౌడ్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని సంగి నేనిపల్లి గ్రామానికి చెందిన మైలారం బాలయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. బాధిత కుటుంబానికి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మృతుడు కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా కుటుంబ సభ్యులకు అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ నాయకులు మౌలాలి, రాజ వర్ధన్ రెడ్డి, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు ఖచ్చితంగా ఓటు వినియోగించికోవాలి

- వనపర్తి జిల్లాలో విజయవంతమైన ఓటరు శోభాయాత్ర
- మే 13న ప్రతి ఓటరు ఖచ్చితంగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపు



నవ తెలంగాణ : వనపర్తి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు చేపడుతున్న స్వీప్ యాక్టివిటీ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సబ్బండ వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, కళాకారులతో వనపర్తి జిల్లాలో సాయంత్రం వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ అత్యంత విజయవంతంగా పూర్తి అయ్యింది. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం, ఇందిరా పార్కు ఇలా మూడు దిక్కుల నుండి వేలాదిగా తరలి వచ్చిన సబ్బండ వర్గాల ప్రజలు ప్లకార్డులు, మేము ఖచ్చితంగా ఓటు వేస్తాం అనే నినాదాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందుకు గుమికూడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటరు స్లిప్ ఇంటింటికీ వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. తన ఓటు ఎక్కడ ఉంది, ఏ ఏరియాలో ఉంది అనే వివరాలు స్లిప్ లో ఉంటుందని అది తెలుసుకొని నవ ఓటర్లు, మహిళలు, దివ్యంగులూ, వయసు పైబడిన వారితో సహా ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు.

ఏమైనా ఇబ్బందులు ఉంటే సి.విజిల్ యాప్ లేదా 1950 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ మే 13న జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటును నిర్భయంగా తనకు నచ్చిన అభ్యర్థికి వేయాలని కానీ ఖచ్చితంగా ఓటు వేయాలని కోరారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరించినా, భయభ్రాంతులకు గురి చేసినా పోలీస్ యంత్రాంగంలో ఎవరికైనా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.



ఓటరు నిర్భయంగా ఓటు వేయాలని అందుకు పోలీస్ యంత్రాంగం రక్షణగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ర్యాలీ లో వచ్చిన వారందరితో జిల్లా కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, కవులు, కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ : వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో గాంధీనగర్, వాటర్ ట్యాంక్, హరిజనవాడ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంతంలో సోమవారం నాలుగవ రోజు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఆదర్శవంతమైన నాయకత్వంలో పార్టీని ముందుకు నడుపుతున్న రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలు మ్యానిఫెస్టో అమలు చేస్తుందన్నారు. చదువుకున్న యువతకు లక్ష వేతనంతో ఖచ్చితమైన మొదటి ఉద్యోగం ఇచ్చి యువ న్యాయం చేస్తారన్నారు. రుణమాఫీ, స్వామి నాథన్ కమిషన్ ఫార్ములా ఆధారంగా కనీసం మద్దతు ధర (%మీరా%) కి చట్టపరమైన హోదా కల్పిస్తారన్నారు. మన బ్రతుకులు మారాలంటే మన బాధలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటే మన రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు ప్రజల సమస్య తీర్చే నాయకుడు మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ మార్నింగ్ వాక్ లో వనపర్తి నియోజకవర్గ, జిల్లా పట్టణ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హమాలీలకు నిలువ నీడ కల్పించండి

- అఖిలపక్ష ఐక్య వేదిక నాయకుల డిమాండ్



నవ తెలంగాణ : వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని గంజి, బజారు హమాలీలకు నిలువ నీడ కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ కార్మికులకు పిలుపునిచ్చే సమయాన గంజి , బజారు హమాలీలు నిలువ నీడ కోసం ప్రయత్నించాలని ఐక్య వేదిక నాయకులకు హమాలీలు విన్నవించారని గుర్తు చేశారు. సోమవారం వారి అభ్యర్థన మేరకు గంజిని పరిశీలించాలన్నారు. హమాలీలకు నిలువ నీడ కల్పించడం కోసం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తామని తెలిపారు. వనపర్తి బస్ డిపో పక్కల గంజి పరిధిలోని బజారు హమాలీలు దాదాపు నూట ఇరవై మంది ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్డు పై నుండి గంజి లోపల వరకు నిలబడే ఉంటున్నారన్నారు. వారికి గతంలో టౌన్ హాల్ వెనకాల ఒక షెడ్ ఉండేదని, కానీ అక్కడ ఉన్న వ్యాపారులు మార్కెట్ యార్డ్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడంతో ఆ షెడ్డు తీసివేసి నిలువ నీడ లేకుండా చేశారన్నారు. అక్కడే దడవాయులకు ఒక షెడ్డు ఏర్పాటు చేశారన్నారు. నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడం వలన ఇక్కడి నుండి అక్కడ వారికి కొత్త రూమ్ ఏర్పాటు చేయడం వలన ఇక్కడ ఉన్న షెడ్డు ఖాళీగా ఉన్నదన్నారు. దాని పక్కల స్థలంలో ఈ హమాలీలకు షెడ్ వేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని, వారు తినడానికి, కూర్చోవడానికి స్థలం ఏర్పడుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం నిర్వహించే మేడే ఉత్సవాలను అక్కడే జరుపుకుంటామని కార్మికులు, హమాలీలు చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీలతో పాటు ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సీపీఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, టీడీపీ రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, శివకుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

"రెండో దపా బీడీ కూలి చర్చలు విఫలం."



- ప్రస్తుత బీడీ కూలి రేట్లపై పది రూపాయలు పెంచుతామన్న యాజమాన్యం
- యాజమాన్య మాటలను వ్యతిరేకించిన కార్మిక సంఘాలు
- మే 8,9 తేదీలలో మళ్లీ చర్చలు

నవతెలంగాణ - అమరచింత

బీడీ కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమ వారం హైదరాబాదులోని బషీర్ సేటు కార్యాలయంలో బీడీ యాజమాన్యం, బీడీ కార్మిక సంఘాల సమక్షంలో జరిగిన రెండో దఫా చర్చలు విఫలం అయ్యావని ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియూసీ, ఐఎన్ టియుసి, బిఆర్కెఎస్యు, టీఎఫ్టియు సంఘాల నాయకులు తెలిపారు.బీడీ యాజమాన్యం తరపున సోయల్ సెట్, ఎస్ సుధాకర్ రెడ్డి, వసీం సెట్, ఫజల్ సెట్, జియా సేట్, వజీర్ బాబు లు కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపారని తెలిపారు. ప్రస్తుత బీడీ కూలి రేట్ల పై పది రూపాయలు మాత్రమే పెంచుతామని యాజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తూ మాట్లాడడం జరిగిందని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం, సీఐటీయూ జిల్లా నాయకులు వేణుగోపాల్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు రాబర్ట్, ఐ ఎన్ టి యు సి బాలరాజు, బి ఆర్ కె ఎస్ యు నాయకులు అబ్రహం, టీ ఎఫ్ టి యు నాయకులు ఖలీల్ తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీడీ కూలీ రేట్లు పెంచి ఇవ్వాలని యాజమాన్యం కు కోరిన లాభం లేకుండా పోయిందని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రావిడెంట్ ఫండ్లో యజమానుల వాటా కింద 50 శాతం జమ చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. బీడీ కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం బీడీ కూలి రేట్లు పెంచి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.కాగా బీడీ యాజమాన్యం రెడ్డి బీడీ యజమాని విష్ణు బాబు ఇతర రాష్ట్రాలకు వెళ్లినందుకు బీడి చర్చలు వాయిదా వేస్తున్నట్లు యాజమాన్యం మళ్లీ మూడో దఫా చర్చలు మే 8,9 తేదీలలో ఉంటాయని కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ చర్చలలో బీడీ యాజమానలు, కార్మిక సంఘాల నాయకులు దేవదానం, కోళ్ల వెంకటన్న, సామేలు, మోష, వెంకటేష్, బాలరాజు, అబ్రహం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామన్నాపాడులో జ్వరాలు,కీళ్లనొప్పులు

- నీటి సమస్యే అంటున్న గ్రామస్తులు ...
- బాధితుల నుండి శాంపిల్స్ సేకరణ ...
- డిఎంహెచ్ఓ జయచంద్ర మోహన్



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని రామన్నాడ్ గ్రామంలో తీవ్ర జ్వరాలు, కీళ్ల నొప్పులతో ప్రజలు బాదపడుతున్నట్లు గ్రామస్తులు వైద్యశాఖ దృష్టికి తీసుకెళ్లారు.సోమవారం నాడు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్,స్థానిక బృందం గ్రామంలోని బాధితుల ఇండ్ల దగ్గరకు వెళ్ళి చికిత్సలు చేసి మందులను అందజేశారు.తీవ్రంగా బాద పడుతున్న 27 మంది రక్త నమూనాలను సేకరించి టెస్టులకు పంపించినట్లు డాక్టర్ భవాని రెడ్డి వెల్లడించారు. గత నాలుగు రోజుల నుండి గ్రామానికి వచ్చే భగీరథ నీరు సరిగ్గా రావడం లేదని ఆ నీటిని త్రాగినప్పటి నుండి అనారోగ్య బారిన పడినట్లు గ్రామంలోని బాధితులు తెలిపారన్నారు.అనంతరం డిఎంహెచ్ఓ పలు విషయాలపై వివరించినట్లు వైద్య అధికారులు తెలిపారు.ఇండ్ల మధ్యల పరిసరాలను శుభ్రంగా ఉంచుక్కొకుండా,నీటిని రోజుల తరబడి నిల్వ చేసి స్వచ్ఛతను పాటించకుంటే అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతాయని సూచించారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జోషి,మండల హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,వైద్య సిబ్బంది,గ్రామ అధికారులు పాల్గొన్నారు.

నాటు సారా పట్టివేత

నవ తెలంగాణ : వనపర్తి

వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యూ బాలాజీ నగర్ లో ఉన్న ఓ ఇంట్లో ఐదున్నర లీటర్ల నాటు సారాను సోమవారం స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు వనపర్తి ఎక్సైజ్ ఎస్ ఐ సంధ్య తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం.. సోమవారం న్యూ బాలాజీ నగర్ కాలనీకి చెందిన బాలమ్మ ఓ ఇంట్లో సారాను విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. దాడుల్లో సారాను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కి తరలించినట్లు ఎస్సై సంధ్య తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైలారం గుట్టపై మైనింగ్ కు వస్తే.. పార్లమెంటుకు ఓటు వేయం..!

బల్మూరు : మండల పరిధిలోని మైలారం గ్రామ సమీపాన ఉన్న మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతించినట్లయితే.. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు గ్రామస్తులము ఎవరము ఓటు వేయకుండా.. తమ నిరసనను వ్యక్తం చేస్తామని, ఏ రాజకీయ పార్టీకి ఓటు వేయవమని హెచ్చరిస్తూ మండలంలోని మైలారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తు వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలు జరిపేందుకు గత నాలుగు సంవత్సరాల నుండి సంబంధిత కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తున్నప్పటికీ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గుట్టపై తవ్వకాలు జరపరాదని నిరసన తెలియజేస్తూనే ఉన్నామని, అయినప్పటికీ ఇటీవల గుట్టపై మైనింగ్ తవ్వకాలకు తమకు టెండర్లు, అధికారాలు దక్కాయని మైనింగ్ తవ్వకాలకు ప్రయత్నిస్తుండడంతో మరోసారి గ్రామస్తులు అందరూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలకు సంబంధించి సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వము స్పందించకపోవడం వల్లనే మైనింగ్ తవ్వకాల కాంట్రాక్టర్లు మరోసారి గుట్టపై తవ్వకాలకు వచ్చారని వారిని మరోసారి కూడా గ్రామస్తులము అందరము అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడంతో ఆపారని తెలిపారు. ఇందుకు సంబంధించి త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఏ పార్టీకి ఓటు వేయబోమని గుట్టపై తవ్వకాలు నిలిపే వరకు తాము నిరసన వ్యక్తం చేస్తామని తెలుపుతూ.. జరగబోయే ఎన్నికలను తాము బహిష్కరిస్తామని వాల్ పోస్టర్లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత రాజకీయ నాయకులు ప్రభుత్వం సరైన సమాధానం మైలారం గ్రామ ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని అంతవరకు ఈ సందిగ్ధం ఇలాగే ఉంటుందేమోనని పలువురు చర్చించుకుంటున్నారు.ఈ విషయమై సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం స్పందించి మండలంలోని మైలారం గ్రామస్తులకు పార్లమెంటు ఎన్నికలలోపే సమాధానం చెప్పినట్లయితే ఎన్నికలు జరిగే సమయంలో ఓటింగ్ లో పాలల్గొంటామని తెలియజేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు: ఎస్పీ



నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ఐదు మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ ఫిర్యాదులను దాఖలు పరిచారు. అనంతరం ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులకు తగు న్యాయం గురించి -02,భూమి పంచాయతీలు. -03,ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తిమ్మాజిపేట మండలం కేంద్రములో కాలనీలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు, మన ప్రాంత సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజాసేవకు అంకితం అయిన అర్.యస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మాజీ సర్పంచ్ వేణు గోపాల్ గౌడ్ స్వామి కాళ్ళ రాజు జోగు శేఖర్ మల్లేష్ శ్యామ్ తదితరులు వున్నారు.

పులి దాడిలో ఆవు మరణించిన
ఘటన స్థలం పరిశీలన



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సోమవారం ఉదయం నవతెలంగాణ పులి దాడిలో ఆవు మృతి. భయాందోళనలో ప్రజలు అనే వార్తకు స్పందించి అటవీ శాఖ ఉన్నత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఆవు మృతదేహాన్ని సోమవారం పరిశీలించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నల్ల వీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కినోని గండి ప్రాంతంలో పులి దాడిలో ఆవు మరణించిన ఘటన స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు బాధిత కుటుంబానికి సమాచారం ఇచ్చి, పిలిపించి పంచనామా నిర్వహించి దహనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అటవీ ప్రాంతంలోకి ఆవు ప్రవేశించడం మూలంగా పెద్దపులి దాడిలో ఆవు మరణించడం జరిగింది బాధిత కుటుంబానికి నష్టపరిహారం సంబంధించిన ఫైలుని పై అధికారులకు చేరవేసి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాము అని తెలిపినాడు. ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ ఎక్స్పర్ట్స్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయదేవ్, అటవీ బీట్ అధికారులు నాగార్జున గౌడ్, ఖాదర్ పాషా, మురళీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

కష్టకాలంలో కాంగ్రెస్ అండ



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో కష్టాల్లో ఉన్న వారికి బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని.. ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, మండల నాయకులు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన ఎండి.జాంగిర్(50) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబ సభ్యులకు తన వంతుగా 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన యంగ్ డైనమిక్ లీడర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి తన తండ్రి బాటలో నడవాలనే ఆశయంతో తన వంతుగా బాధిత కుటుంబ సభ్యులకు 3వేల ఆర్థిక సాయం అందజేసి తన ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభు తేజ, ఎండి.రఫీక్, ఎండి. షబ్బీర్, మోల్ సాబ్ షర్ఫుద్దిన్, ఆలకుంట శంకర్, మహేష్ రెడ్డి, గూడు, బాబు, అజీమ్, ధార గోపాల్, బాదిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపద్బాంధవులు మాజీ సర్పంచులు..

- కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్ యాదవ్.

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా.. అవధులు ఉన్నవారిని ఆదుకోవడంలో ఆపద్బాంధవుడ జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, ఊరుకొండపేట మాజీ సర్పంచ్ అనితనాగోజీ లు అని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామానికి చెందిన కొండేటి సుశీలమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. జననేతలు జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి మరియు ఊరుకొండపేట మాజీ సర్పంచ్ అనితనాగోజీ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి 5వేలు, మరియు ఊరుకొండపేట మాజీ సర్పంచ్ అనితనాగోజీ 5వేలు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ 3వేలు మొత్తం 13వేలు బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటమ్మ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ బుచ్చమ్మపాపయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు అజహర్, ప్రవీణ్ రెడ్డి, సాటు పర్వతాలు, కాటామోని జంగయ్య, సజీద్, చిన్న వెంకటయ్య , మొండేళ్ల రమేష్, కప్పర క్రిష్ణ, శ్యామ్,జంగిటి బస్మయ్య, ముత్యాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

గోకుల్ నగర్ కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ -అచ్చంపేట



పట్టణంలోని గోకుల్ నగర్ కాలనీలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్ ఆదేశాల మేరకు ఉదయం నుండి కార్డెన్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 70 టూ వీలర్స్, ఒక ఆటో, ఒక కారు,అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ తెలిపారు. కార్డెన్ సెర్చ్ ప్రధాన ఉద్దేశం శాంతి భద్రత పరిరక్షణ, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలులో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కో కుండా ముందు జాగ్రత్తగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డెన్ సెర్చ్. నిర్వహించినట్లు తెలిపారు. ప్రశాంత వాతా వరణంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని సూచించారు. డీఎస్పీ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మత రాజకీయాలుతో బీజేపీకి ఓట్లు పడవు

- భారతదేశంలోలౌక్యవాదం నిలపడంకాంగ్రెస్‌కె సాధ్యం
- పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కేంద్రంలోని ప్రభుత్వం రాముని పేరు చెప్పి ఓటు రాబట్టాడానికి ప్రజలకు అక్షింతలు చేతుల పెట్టి, నిరుద్యోగాన్ని అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని మరచి మతాల రాజకీయాలు చేస్తుందని, కెసిఆర్ సోనీమ్మ ఇచ్చిన తెలంగాణతో అప్పుల ఊబిలో ముంచాడని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని చేన్నపరావుపల్లి, నారాయణ పల్లి, గంట్రావుపల్లి, జొన్నల బొగుడలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం విస్తృతంగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ జగదీశ్వర్ రావు తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పాలకులు ఎన్ని దుర్మార్గాలు చేసిన, పోలీస్ స్టేషన్లో ఎన్ని కేసులు పెట్టినా వెన్నంటూ నా వెంట ఉంటూ నా గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కెసిఆర్ తెలంగాణ తెచ్చింది నేనని చెప్పడం సిగ్గుచేటు అని తెలంగాణ వచ్చింది అమరవీరుల త్యాగాల వల్ల, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షమేరా సోనియమ్మ తెలంగాణ ప్రజల కష్టాలను తరలించడానికి తాను రెండు రాష్ట్రాల్లో నష్టపోతున్న అని తెలిసి కూడా తెలంగాణ ఇచ్చిన సోనిమ్మకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని ఆ రుణం తీర్చుకోవడానికి రాష్ట్రంలో పార్లమెంట్ సభ్యులను అత్యధిక మెజార్టీతో అన్ని స్థానంలో గెలిపించాలని సోనియమ్మకు కానుక ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తనకు ఇచ్చిన మెజార్టీ కన్నా అత్యధిక మెజార్టీ మల్లు రవి గారికి ఇచ్చి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ వచ్చినప్పుడు మిగులు చూపిస్తే ధనిక రాష్ట్రం అని పొగిడిన కేసీఆర్ అప్పుల తెలంగాణగా కాంగ్రెస్ చేతిలో పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, యువ నాయకులు మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ సర్పంచులు పగడాల చిన్నయ్య, రామేశ్వరరావు నాగమ్మ కురుమయ్య సత్యం, విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ కురుమూర్తి, రామ్ లాల్ నాయక్, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీలు బద్య నాయక్, ధర్మేందర్, యువజనకాంగ్రెస్ పార్టీ తాలూకా అధ్యక్షులు దాసరి ఉదయ్ కుమార్ కుమార్ ,ఉపసర్పంచు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాకేష్, సాయిబాబా, మురళీమోహన్ ,బొల్లె విష్ణు, ముచ్చబోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహారణ

- పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు,
- పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, ఉదయ కుమార్.



నవ తెలంగాణ కందనూలు

పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం రిటైనింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ కుమార్,తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29 రోజున 21 మంది అభ్యర్థులలో 02 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల బరిలో 19 మంది ఉన్నారని ఆయన తెలిపారు

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దాం: డి హెచ్‌పీఎస్

నవతెలంగాణ-నాగర్- కర్నూల్ రూరల్

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దళితులకు బద్ధ శత్రులు అయిన బిజెపిని ఓడిద్దామని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళితుల హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) సోమవారం నాగర్కర్నూల్ జిల్లా కౌన్సిల్ సమావేశంను అవుట వెంకటస్వామి అధ్యక్షతన స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులకు చేసింది శూన్యం అనీ, పైగా దళితులకు రక్షణ లేకుండా పోయిందనీ, అందుకే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కొరకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని మారుపాక అనిల్ కుమార్ అన్నారు. బిజెపి మోడీ, అమిత్ షా నేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మతసామరస్యం తీవ్రంగా దెబ్బతిందని దళితులపైన దాడులు పెరిగాయని లౌకిక దేశాన్ని హిందూ రాజ్యాంగా మార్చాడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతుందని చెప్పారు. కొన్ని రాష్ట్రాల్లో దళితులపై దాడులకు అంతే లేదు అంతేగాక మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని తన గుప్పిట్లోకి తీసుకుంది అన్నారు. స్వతంత్ర న్యాయవ్యవస్థ యొక్క అస్తిత్వం కూడా ప్రమాదంలో పడిందని, ఆర్ఎస్ఎస్ కనుసనల్లోనే బిజెపి 10 ఏళ్ల పరిపాలన సాగిందని, దేశం సరిహద్దు ఉద్రిక్తలు దేశంలోపల మత విద్వేషాలు, గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి ఈ దేశ ప్రజల కోసం చేసింది ఈసమంత మేలు కూడా జరుగలేదని ఎద్దేవ చేశారు. పైగా దేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి పూనుకున్నదనీ, ఇంటర్నల్ గా ఓ పథకంతో సకల ప్రయత్నాలు కూడా చేసిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు బిజెపి సాధిస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తామని కర్ణాటక బిజెపి ఎంపీ అనంతహెగ్డే బాహాటంగా ప్రకటించారని చెప్పారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపిని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దళిత బహుజనులు ఓటు ద్వారా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు గానీ విద్య వైద్య రంగాలను మెరుగుపరిచిన దాఖలాలు గాని ఎక్కడ లేవు అన్నారు. 2014 ఎన్నికలు అబద్ధాలు, మాయలు మ్యాజిక్కులతో మోడీని అధికార పీఠం ఎక్కించిన అంబానీ ఆదానీలకు పవర్ లోకి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీలు, సి పోర్టులు, ఎయిర్పోర్టులు విద్యుత్ ప్రాజెక్టు, రైల్వేలు రోడ్లు, టోల్గేట్లతో సహా అనేక ప్రభుత్వ సంస్థలను కట్టబెట్టి మోడీ తన కృతజ్ఞత చాటుకున్నాడు అన్నారు. ఆఖరికి ఫోటోలు కూడా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే ధనార్జనే ధ్యేయంగా స్మగ్లింగ్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి అనైతిక చర్యలకు దేశం తలుపులు తెరిచినట్లే అని చెప్పారు నోట్ల రద్దుతో దేశాన్ని అల్లకల్లోలం చేశారని కరోనా సమయంలో ప్రజల్ని గాలికి వదిలేసారని, కార్మిక చట్టాలు రైతు చట్టాల పేరుతో రైతులను, సామాన్యులను అష్ట కష్టాలు పెట్టారన్నారు. ఆర్థిక వ్యవస్థ కొంటుపడిందనీ, జిడిపి గోరంగా దెబ్బ తిందని నిత్యవసర వస్తువుల ధరలు అందనంత ఎత్తుకు ఎదుగుతూ సామాన్యుడు బతుకు భారమైపోయిందని వాపోయారు ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, నాయకులు చిన్నపాగ శ్రీనివాస్, బాలపీరు, మారేడు శివశంకర్, సురేష్, బండి శ్రీను, దాసరి బాలకృష్ణ, తప్పేట కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు కంకణం కట్టుకోవాలి

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



వంగూరు : ఇంకా ఆరు సంవత్సరాల ఉద్యోగం సర్వీస్ ఉన్నప్పటికీ కూడా పేద ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చారని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిగతా రెండు పార్టీల అభ్యర్థులతో పోల్చుకుంటే నిరుపేద కుటుంబంలో పుట్టి చదువులో పెద్ద చదువులు చదివిన పేద ప్రజలకు సేవ చేయటానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి స్థానికేతరుడని అలాంటి అభ్యర్థిని గెలిపించుకుంటే ప్రయోజనం శూన్యమని అయినా కూడా గతంలో ఎంపీగా ఉండి నాగర్ కర్నూల్ జిల్లాకు ఓరగ పెట్టింది ఏమీ లేదని , ఢిల్లీ అధికార ప్రతినిధి ఉండి కూడా సంచులు మోసినాడే తప్ప ప్రజలకు ఒరగ బెట్టింది లేదని ఆయన ఎద్దేవా చేశారు. అదేవిధంగా బిజెపి కాంగ్రెస్ ఒకటేనని ఆయన అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి కేంద్రంలో బిజెపి గెలవాలని శత ప్రయత్నాలు చేస్తున్న తీరును ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. కేంద్రంలో పెద్ద మోడీ రాష్ట్రంలో చిన్న మోడీ ఇద్దరు కలిసి ప్రజల నెత్తిపై చెడగొప్పురం మోపుతున్నారు అన్న సంగతి తెలుసుకోవాలని ఆయన సూచించారు. కార్యకర్తలకు సీఎం స్థాయిలో కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నాడు అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత జిగదారిందో మనమే అర్థం చేసుకోవాలని ఎద్దేవా చేశారు.ఇప్పటివరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా కూడా ఆరు గ్యారంటీల సంగతి పక్కనపెట్టి, ఎన్నికల స్టంట్ పేరుతో నన్ను అభివృద్ధి చేయనిస్తలేరని పలుకుతున్న రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పసిగట్టాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేంద్రంలో మోడీ మాయ పాచికలను ప్రజలపై వదులుతూ మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత పది సంవత్సరాల లో కెసిఆర్ ప్రభుత్వంలోని పేదలకు రైతులకు అన్ని పథకాలు అందినాయని గుర్తు చేశారు. కావున నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్య కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ టౌన్ ప్రెసిడెంట్ జంగయ్య అంజి ఎల్లా గౌడ్ సాయిలు డిండి బాలస్వామి గౌడ్ కమలాకర్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వరి గడ్డి దహనం..

- చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు..
- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు అంటున్న గ్రామస్తులు..



నవతెలంగాణ- వెల్దండ

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వెల్దండ మండలం కంటోన్ పల్లి గ్రామంలో పంట పొలాలకు నిప్పంటుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెల్దండ నుండి కంటోన్ పెల్లి గ్రామానికి వెళ్లే దారి పక్క వెంబడి వ్యవసాయ బోర్లకు కరెంటు సరఫరా చేసే విద్యుత్ వైర్లు వద్ద షార్ట్ సర్క్యూట్ ప్రమాదం చోటుచేసుకుని సమీప పంట పొలాలన్నిటికీ నిప్పు అంటుకుంది. దీంతో ఇటీవల కోసిన వరి మడులలోని వరిగడ్డి కాలిపోయింది. ప్రధానంగా గ్రామానికి చెందిన తోట సుదర్శన్, తోట లక్ష్మణ్ , సురేందర్ ల వ్యవసాయ పొలాల మీదుగా చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు ఉండడంతో , స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడంతో వైర్లన్నీ కిందకు వేలాడడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి చెందిన 50 కేజీల నల్ల పైపు కేబుల్ వైర్ సైతం మండలంలో కాలిపోయినట్లు పేర్కొన్నారు. పొలాలలో వ్యాపి ఇస్తున్న మంటలను ఆర్పేందుకు రైతులు పవర్ స్ప్రేయర్ల ద్వారా నీటిని చల్లి మంటలను ఆర్పారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలా ప్రమాదాలు ప్రతి సంవత్సరం జరుగుతున్నాయని వారు ఈ సందర్భంగా ఆరోపించారు. విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే స్తంభాల మధ్య దూరం తగ్గిస్తూ విద్యుత్ సరఫరా చేయాలని వారు కోరారు.

ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



తిమ్మాజిపేట : ఈపాస్ మిషన్ ద్వారానే రైతుకు ఎరువుల అమ్మకాలు జరగాలని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ సూచిం చారు. తిమ్మాజిపేట మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని సోమ వారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈపాస్ మిషన్ ను ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందుల అమ్మకాలకు సంబం ధించిన రికార్డులను పరిశీలించి దుకాణపు యజమానికి పలు సూచనలు సలహాలు చేశారు. దుకాణంలో నిల్వ ఉన్న రైతులకు అమ్మిన ఎరువుల వివరాలు ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. రైతుకు ఎరువులు మందులు విత్తనాలు అమ్మితే రసీదు ఇవ్వడం తప్పనిసరి అని ఆదేశించారు. నిషేధిత మందులు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవన్నారు.

ఉపాధి కూలీలకు
ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి..

- ఎంపీడీవో విజయ్ కుమార్.

ఊరుకొండ : జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన, ఫీల్డ్ అసిస్టెంట్ల పైన ఎంతైనా ఉందని ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ ఆయన తనిఖీ చేశారు. ఉపాధి పనులను చెరువు పూడిక పని పరిశీలించి.. ఉపాధి పని ప్రదేశంలో త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని, ఉపాధి పనులకు 200 మందిని సమీకరించాలని సూచించారు. కూలీలకు ఎండ తీవ్రత తగలకుండా నీడ కొరకు షేడ్ నెట్ మరియు మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. నర్సరీ లో 100% మొక్కలు మొలకెత్తే విధంగా తగు చర్యలు తీసుకోవలని, ఖాళీ బ్యాగ్స్ లో స్థానికంగా లభించే విత్తనాలు నాటాలని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో, కార్యదర్శి, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడిని
పరామర్శించిన ఉబెదుల్లా కొత్వాల్

కందనూలు : నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్ ను సోమవారం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ ఆయన నివాసంలో పరామర్శించారు. మహమ్మద్ గౌస్ కు కిడ్నీ సంబంధిత ఆపరేషన్ కావడంతో అయన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. నాగర్ కర్నూల్ కి వచ్చిన ఓబేదుల్లా కొత్వాల్ గౌస్ ను పరామర్శించి. యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఆయనతోపాటు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హాబీబుర్రహ్మాన్, కౌన్సిలర్ మమ్మద్ నిజాం, ముస్లిం మైనారిటీ నాయకులు హబీబ్ ఖాన్, సాధిక్ పాషా,షేఖ్ మక్బుద్,మొహమ్మద్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యాన్యువల్ డే

కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లి అంగన్వాడి రెండవ కేంద్రంలో అంగన్వాడి టీచర్ కృష్ణమ్మ ఘనంగా యాన్యువల్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చేరినప్పటి నుంచి చిన్నారులు నేర్చుకున్న విద్యాభ్యాసం ను పరీక్షించి చిన్నారుల ప్రతిభ ఆధారంగా వారికి ప్రతిభ గుర్తింపు కార్డులను అందజేసినట్లు ఆమె తెలిపారు.

చెరువు ఆవరణలో సాయంకాలం సరదాగా

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలంలో ఒకప్పుడు నిండు కుండల ఉన్నటువంటి చెరువు ప్రస్తుత వేసవి కాలం లోని తీవ్ర ఎండల ప్రభావం వలన చెరువు అడుగంటి పోతుంది. చెరువు వల్ల ఎన్నో ఎకరాల బీడు భూములు సాగయేవి. కానీ ప్రస్తుతం చెరువు ఎండు ముఖం పట్టింది. ఈ సంవత్సరం వర్షాలు అధిక మొత్తంలో పడకపోవడంతో రైతులకు వానకాలం పంట మాత్రమే చేతికి వస్తుంది రెండవ పంటకు సరిగ్గా నీరు అందడం లేదు అని రైతులు వాపోతున్నారు. ఎండిపోయిన చెరువు ఆవరణలో వేసవి కాలం రిత్య పిల్లలు సాయంకాలం వేల సరదాగా ఆటలు ఆడుతున్నారు

బాధిత కుటుంబాలకు అండగా ద్యాప నిఖిల్ రెడ్డి..

నవతెలంగాణ- ఊరుకొండ

అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బాదిత కుటుంబాలకు మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి అండగా నిలబడు తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన పెరు మల్ల బాలమ్మ (55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఉల్ఫత్ బేగం(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కొండేటి సుశీలమ్మ (55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ షైబాజ్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, వార్డు మాజీ సభ్యులు గుండ్లపల్లి శ్రీశైలం, ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొండేళ్ల అశోక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శులు మాసుం, షాకేర్, కాంగ్రెస్ నాయకులు మన్సూర్ చుక్కపురం అంజయ్య గౌడ్, అమీర్, మ్యాకల శ్రీనివాసులు, మన్న మధు, అమ్ము, డా రాజేష్, డిఎస్ఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



మరికల్ : మండలంలోని జిన్నారం గ్రామానికి చెందిన ప్రముఖ గల్ఫ్ లండన్ ఎన్నారై వ్యాపారవేత్త నంగి దేవేందర్ రెడ్డి, లండన్ ఎన్నారై సోదరులు నంగి బాచిరెడ్డి సోదరులు సోమవారం హైదరాబాదులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మునిష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు బీజేపీకి రాజీనామా చేశారు. ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు సి రోహిన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నంగి దేవేందర్ రెడ్డి భాష్ రెడ్డి ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు వారికి స్వాగతం పలికి అభినందించారు.

ఈవీఎంల గోడౌన్‌ల పరిశీలన



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లాకు పోలీస్ అబ్జర్వ్ వచ్చిన డీఐజీ కాలు రామ్ రావత్, ఎస్పీ యోగేష్ గౌతమ్ లు సింగారం శివారులోని శ్రీ దత్త బృందావనం బీఈడీ కళాశాలలో నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్‌ను, కౌంటింగ్ హాల్, ఈవీఎం లు పంపిణీ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు తదితర వాటిపై ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోడౌన్ దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అనుమానాస్పద అంశం తమ దృష్టికి వచ్చిన క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని, ఎన్నికల ప్రభావిత అంశాలపైనే దృష్టి పెట్టాలని, ఎన్నికలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు లింగయ్య, మహేష్, నారాయణపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధు మోహన్, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఐటీబీపీ భూపాల్ సింగ్, తహసీల్దారు రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి

ఊట్కూర్ : ప్రజా సే వే నా లక్ష్యం అని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి తరఫున మండలంలోని ఎడవెల్లి, చిన్నపొర్ల గ్రామాలలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అందరి సహకారంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలను గుర్తించి పరిష్కారం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే ప్రజలు తనను గెలిపించినట్లు మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల దగ్గర వచ్చి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చిన్నపొర్లలో ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు . గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. చిన్నపొర్లలో నెలకొన్న సమస్యలను ప్రణాళిక ప్రకారం పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ఊట్కూర్ మండలానికి తాను దత్తగా తీసుకొని అభివృద్ధి చేయడం జరుగుతుందని, తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని, తాను గెలిస్తే చెప్పటం కాదు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఎంపిక గెలిచిన వెంటనే ప్రజల దగ్గరకు వచ్చి వారి సమస్యలను వారి దగ్గర తెలుసుకొని పరిష్కరించడానికి తనవంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అందరికీ సమానంగా చూసే పార్టీ అన్నారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దేశం కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే జాతీయ ఉపాధి హామీ కూలీలతో సహా దేశవ్యాప్త కార్మికులందరికీ జాతీయ రోజువారీ కనీస వేతనం రూ.400లు వచ్చేటట్లు చూడడం జరుగుతుందన్నారు . చదువుకున్న యువతకు ఖచ్చితమైన మొదటి ఉద్యోగం ఇవ్వటం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి ఏడాది లక్ష రూపాయల సహాయం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సరైన మద్దతు ధర స్వామినాథ కమిషన్ ఫార్ములా ఆధారంగా కనీసం మద్దతు ధర కి చట్టబద్ధం చేయడం జరుగుతుందన్నారు. తనను గెలిపించాలని, దేశ ప్రధాని రాహుల్‌గాంధీ కావాలని, ఇందుకు ప్రజల సహకారం ప్రజల ఓట్లు కాంగ్రెస్ వైపు ఉండాలని సూచించారు. ఎంపీగా తనను గెలిపిస్తే ఐదు సంవత్సరాలు పాటు ప్రజల సేవ చేయడమే తన కర్తవ్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ నియోజవర్గ నాయకులు రవికుమార్, బాలకృ ష్ణారెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మణెమ్మ , ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి , దుర్గం శ్రీనివాస్, మహమ్మద్ హుస్సేన్ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశిధర్ రెడ్డి సమక్షంలో కొంతమంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి , సమీ శివరామరాజు, సత్యనారాయణ రెడ్డి , పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి , ఎల్కోటి లక్ష్మి కాంత్ రెడ్డి , ఎస్ఎం షకీల్ , పగిడి మారి నారాయణ గౌడ్‌లతో పాటు కార్యకర్తలు, అభిమానులు ఆయా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం

మరికల్ : మండలంలోని అప్పంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మద్దతుగా మరికల్ మండలం అప్పంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ధన్వాడ మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత పార్లమెంట్ నియోజకవర్గమైన మహబూబ్ నగర్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించి తెలంగాణ ప్రజలకు ఢిల్లీలో వారధిగా, ముఖ్యమంత్రి రేవంత్‌కి తోడుగా ఉండి మండలానికి, గ్రామానికి కావాల్సిన నిధులు సాధించే యువకుడిని గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గుర్తు అయిన చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, హరీష్ రెడ్డి, బునీడ్ వెంకట్ రెడ్డి, మాలే దామోదర్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాలే అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, జనార్ధన్ , కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి : వంశీచంద్‌రెడ్డి

మరికల్ మండలంలోని కనుమనూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన బిజెపి కి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. వాయు, జలాల ,కాలుష్యం, దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చిత్తనూరు ఇథ నాల్ కంపెనీ అనుమతి ఇచ్చింది ఎవరో ప్రజలు ఆలోచన చేసుకోవాలని అన్నారు. కంపెనీ ఏర్పాటుకు అనుమతించింది బీజేపీ, దానికి సహకరించింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. వచ్చే నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చల్లా వంశీచందర్ రెడ్డి కోరారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలలో గెలిచిన, ఓడిన, మీ గ్రామానికి వచ్చి మీతో కలిసి కంపెనీని రద్దు చేయాలని నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జలంధర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, ఎర్ర దామోదర్ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో..



మరికల్‌లో..



మేడేస్ఫూర్తితో పోరాడుదాం : ఐఎఫ్‌టీయూ

మక్తల్ :1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం అధిక పని గంటలు తగ్గింపునకై వెట్టిచాకిరికీ వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిందని ఐ ఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ అన్నారు. సోమవారం మక్తల్ పట్టణంలోని బజారు హమాలీల దగ్గర మేడేను ఉత్సాహంగా జరపాలని ఐ ఎఫ్ టీయూ ఆధ్వర్యంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలు 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చివేసి మిగతా 15 చట్టాలను పూర్తిగా రద్దు చేశారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లలో కార్మిక సమ్మెపై అనేక ఆంక్షలు విధించారని అన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని చేయొచ్చని నిబంధనను తీసుకొచ్చి అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించేటట్లు మోడీ గవర్నమెంట్ చేసిందని అన్నారు. సెలవు దినాలు లేవు.. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని, కార్మికు లకు న్యాయమైన వేతనాలు అందక, చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగుతున్నారన్నారు. కార్మిక వర్గం చైతన్య వంతంగా మే డే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని, పాలకుల కుట్రలను తిప్పికొట్టాలని మోడీ ప్రభు త్వానికి చెరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆన ంద్,నాగప్ప, రాజు, మోహన్‌రెడ్డి, స్ప్రైలబ్, లక్ష్మణ్,అంజి, కార్మికులు హాజరయ్యారు.

వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి : ఎస్పీ



మరికల్ : తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సరిహద్దు రాష్ట్రాల చెక్ పోస్టుల వద్ద , అంతర్ జిల్లా చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబంది ప్రతి వాహనానికి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సోమవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని అంతర్ జిల్లా చెక్‌పోస్టు లాల్కోట చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబంది డ్యూటీ రోస్టర్ రిజిస్టర్‌ను, వాహనాల తనిఖీల నెంబర్లను రికార్డు చేసే రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు.. ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయో గించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి, అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. రూ.50వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి అప్పగించాలని సూచించారు. రూ. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని తెలిపారు. చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు అవసరాలను ఏర్పాటు చేయాలని, వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున విధులు నిర్వర్తించే సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీళ్ళు, గ్లూకోస్ వాటర్ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంబడి ఎస్ఐ మురళి , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

- మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



మక్తల్ : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు ప్రజలకు పలు సామాజిక అంశాలపై మాటల ద్వారా పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... ప్రజలు మత్తు పదార్థాలైనా గంజాయి, డ్రగ్స్, మద్యం, గుడుంబా, గుట్కాలు తదితర వాటికి దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్యాలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాలలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఈ వేసవి సెలవులను నాలెడ్జ్ పెంచుకోవడనికి సద్వినియోగం చేసుకోవాలని, బుక్స్ రీడింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్సులు తదితర వాటిని నేర్చుకోని మన స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని సూచించారు. వేసవి సెలవులు ఉన్నందున చిన్న పిల్లలను, యువకులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. ఈత నేర్చుకోవడానికి బావులు, చెరువులు, కుంటలు కృష్ణానది దగ్గరకు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛగా ధైర్యంగా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల భద్రతపై పోలీసు అధికారులు పూర్తి భరోసా కల్పిస్తున్నామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నవ తెలంగాణ డెస్క్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం మద్దూర్ మండలంలో 18 గ్రామాలలో పనిప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ వస్తుందని, దీని ఫలితంగా ఉపాధి పనులకు 8 నుంచి 10వారాలు గడిచిన కూలీ డబ్బులు రావడం లేదన్నారు. చట్టంలో పదిహేను రోజుల్లో డబ్బులు చెల్లించాలని ఉన్న ఎక్కడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతల పేరుతో 100 నుంచి 150 రూలకు మించి కూలీపడడం లేదని, వేసవికాలం కావడంతో ఎండల తీవ్రతకు కులీలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, పని ప్రదేశాల్లో నీడ కోసం టెంట్లు , తాగడానికి మంచి నీరు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూలీలకు గతంలో పది సంవత్సరాల క్రితం పనిముట్లు ఇచ్చారని, మళ్లీ ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతమూడు సంవత్సరాలుగా గడ్డపార మొనలకు డబ్బులు ఇవ్వడం లేదని, మంచినీళ్లకు డబ్బులు ఇవ్వడం లేదని వాపోయారు. ఉపాధి కూలి కొలతలకు (పొడవు/వెడల్పు 10ఫీట్ లు లోతు 1ఫీట్)కు రూ.300ల నుంచి 600/-రూలకు పెంచాలని డిమాండ్ చేశారు. సంవత్సరంలో 200రోజుల పాటు పని దినాలు కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కూలీడబ్బులు చెల్లించాలన్నారు. పనిప్రదేశాల్లో టెంట్లు, గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటిని ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాల్లో ప్రథమ చికిత్స కిట్లు ఉంచాలన్నారు. ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని, గడ్డపార మొనలకు వారానికి రూ.500లు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. ఉపాది హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రంను ఎంపీడీఓ జయరాములుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మద్దూర్ మండల కార్య దర్శి భీంపూర్ హన్మంతు, రైతుసంఘం జిల్లా అధ్య క్షులు అశోక్, జిల్లా నాయకులు హన్మంతు, విజయ్ బాబు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జాతరను విజయవంతం చేద్దాం

- అంబేద్కర్ జాతర సంఘం జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ మహేష్

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో మే 1వ తేదీన నిర్వహించే అంబేద్కర్ 2వ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దళిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అందరూ కృషి చేసి విజయ వంతం చేయాలని అంబేద్కర్ జాతర సంఘం జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ మహేష్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా సాయంత్రం పళ్ల హరిజన వాడ ఎంబీ హైస్కూల్ నుంచి పుర వీధుల గుండా ర్యాలీ మెట్రో గార్డెన్ వరకు ఉంటుందని తెలిపారు. అనంతరం జాతరకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు మహేష్ అధ్య క్షతన సాయంకాలం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య వక్తలు గా ఉస్మానియా ప్రొఫెసర్ కాసీం, ప్రజా కళాకారులు సుక్క రామ్ నర్సయ్య జిల్లా ప్రధాకార్యదర్శి ఈశ్వరమ్మ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఈశ్వరమ్మ రమేష్, చంటి చిన్నయ్య హనుమంతు, విష్ణు, నారాయణ, హనుమంతు, గజలప్ప , చిన్నికృష్ణ, కృష్ణ, సాలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

క్రిష్ణా : బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు, కార్యదర్శి శ్రీనివాసులు, నల్లే నర్సప్ప కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డీకే కిష్టప్ప, శక్తి సింగ్, బూత్ అధ్యక్షులు దవలే రమేష్, కోర్వన్ మహేష్ బీజేవైఎం నాయకులు సచిన్ బట్ మంజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

డేటాఎంట్రీపై ఆరా : అసిస్టెంట్ కలెక్టర్

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో శిక్షణ నిమిత్తం అసిస్టెంట్ కలెక్టర్ (ట్రేని)గా వచ్చిన గరీమా నరుల శిక్షణలో భాగంగా పోలీస్ శాఖకు సంబంధించి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ శాఖ సంబంధించి వివిధ వింగ్స్‌ను వాటి పనితీరును పరిశీలించారు. డీపీఓ పోలీసుల శాలరీస్, అలవెన్సు, మెడికల్‌కు సంబంధించిన బిల్లులు తదితర వాటిపై అడిగి తెలుసు కున్నారు. డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఆఫీసులో జిల్లాలో జరిగే క్రైమ్ కు సంబంధించిన డాటాఎంట్రీ మంత్లీ రిపోర్ట్స్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ శాఖలోని నూతన సాంకేతిక వ్యవస్థ పై ఐటీ కోర్ టీం ద్వారా పోలీసులకు నూతన సాంకేతికతపై శిక్షణ ఇచ్చే విధానం టీఎస్ కాప్ పోలీస్‌కు సంబంధించిన డాటా ఎంట్రీ తదితర విష యాలపై ఆరా తీశారు. కమాండ్ కంట్రోల్ జిల్లాలోని సీసీ కెమెరాలు, తది తర వివరాలు, పోలీస్ వ్యవస్థ లో సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డయల్ 100, ఎస్ బీ టీం, పాస్ పోర్ట్, జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్, పోలీస్ ఆయు ధాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐరామ్‌లాల్, ఆర్ ఐ నరసింహ, డీసీఆర్బీ ఎస్ఐ సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి చల్లా

ఊట్కూర్: ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి వేడుకున్నారు. మండలంలోని పులిమామిడిలో బీరప్ప బండారు ఉత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు రవికుమార్ బాల కృష్ణారెడ్డి మక్తల్ మాజీ జెడ్పీటీసీ గోపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్కోటి లక్ష్మీ కాంత్ రెడ్డి , స్థానిక మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బండారోత్సవాలు

మక్తల్ : మక్తల్ మండలం , మాధ్వార్ గ్రామంలో బీరప్ప బండారు ఉత్సాహాలు ప్రతి 9 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప బండారు ఉత్సవ కార్యక్రమంలో బాగంగా సోమవారం మాధ్వార్‌లో బీరప్ప బండారు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కురువ యాదవులు బీర లింగేశ్వర స్వామి కురువ కుల దైవం మొదటిరోజు బండారు ఉత్సవాల సందర్భంగా కురు వకులస్తులు తమ పెళ్లీడు బాల,బాలికలతో పాటు చిన్నారి బాలలకు బండారు చల్లి పట్టం కట్టించి పెళ్లి వేడుకలకు సన్నద్ధం చేస్తారు. దేవుడు కృప కటాక్షలతో వారి జీవితం సుఖసంతోషాలతో సాగుతుందని విస్వసిస్తారు. విశ్వసానికి మారుపేరువైన కురువ కులస్తులు నమ్మే బీరప్ప దేవుడని అలాంటి బీరప్ప బండారి ప్రతి 9 సంవత్సరాలకు ఒక సారి జరిగే బండారు ఉత్సవాల సందర్భంగా మక్తల్ అభివృద్ధి కోసం బీరప్ప దేవుడిని భక్తులు కోరారు. బీరప్ప దీవెనలతో ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు రైతు పొలాలు సస్యశ్యా మలం కావాలని ఆకాంక్షించారు. వేడుకలను భక్తిశ్రద్ధలతో సోదర భావంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చారు మహారాష్ట్ర, హైదరాబాద్ జిల్లా నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆరాధ్య దైవమైన బీరా లింగేశ్వర స్వామి బిరప్ప బండరు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బీరప్ప బండరు ఉత్సవ కమిటీ నాయకులు అభినందన తెలిపారు. జోగు జీర్ ఎంకప్ప గంజి గోవిందప్ప డోర్ నింగప్ప అమ్మనోల లక్ష్మీకాంత్ వెంకటరమణ అమ్మనోల వెంకటప్ప కృష్ణ మాజీ డిప్యూటీ సర్పంచ్ అరికెలు సౌరప్ప సక్రమల్ల నరసింహులు ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ కొండయ్య , ఎంపీటీసీ బలరాంరెడ్డి , డా॥శ్రీనివాసరెడ్డి , సంతోష్ రెడ్డి, రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ , వెంకటేష్ గౌడ్ , ఎంపీటీసీ ఇందిరమ్మ , గాల రాములు వడ్ల సత్యప్ప, మల్లేపల్లి ఆశప్ప, వడ్ల శ్రీనివాస్ , బొంబాయి శంకరప్ప , బుడబోయి బాలు పేట సౌరప్ప, ఎర్రంకొల్ల లక్ష్మయ్య , ఎర్ర తాయప్ప బాట విశ్వనాథ్ , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ , వడ్ల నరసింహ, భక్తులు పాల్గొన్నారు.

పోక్సో కేసు బాధితురాలికి ..కుట్టు మిషన్ అందజేత

జోగులాంబ గద్వాల : జిల్లా లో పోక్సో, అత్యాచార బాధితులకు వైద్య , న్యాయ , సైకలాజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్‌శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడు పబడుతున్న భరోసా కేంద్రం బాధితులు ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం పోక్సో, అత్యాచార కేసులలో ఉన్న ఎంతో మంది బాధితులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తోందనీ అలాగే భరోసా సిబ్బంది బాధితుల నివాస ప్రాంతాలను సందర్శించి, వారి సాంఘిక, ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాలకు భరోసా బాధిత సహాయ నిధి క్రింద రూ.5 నుంచి 10 వేల రూ" ల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఫోక్సో కేసులో ఉన్న బాధితురాలి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారికి బాధి తుల సహాయ నిధి కింద రూ.7 వేల విలువ గల కుట్టు మిషన్ ను సోమవారం భరోసా సిబ్బంది అందజేసినట్లు ఎస్పీ తెలిపారు. బాధిత మహిళలు భరోసా కేంద్రం కల్పిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతహాగా తమ కాళ్ళ పై తాము ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో బాగం కావాలని సూచించారు.

నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి .. తరలిన సీపీఐ(ఎం) నాయకులు



జోగులాంబ గద్వాల : వనపర్తిలోని దాచేపల్లి లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి జోగులాంబ గద్వాల జిల్లా నుంచి సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దేశంలో ప్రజాస్వామ్య స్థాపన కోసం, నిరంకుశ , నియంతృత్వ పాలన విధానాలకు వ్యతిరేకంగా లౌకిక రాజ్య స్థాపన కోసం ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. బయలు దేరిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట స్వామి, రేపల్లె దేవదాసు , మద్దిలేటి , నర్మదా , పరంజ్యోతి , వీవీ నరసింహ , ఉప్పేర్ నరసింహ, ఈశ్వర్ , ఆంజనేయులు , విజయ్ కుమార్, ప్రవీణ్ , వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.కే సిద్ధప్ప



జోగులాంబ గద్వాల : జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి సిద్ధప్ప ప్రజలకు సూచించారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు ఎక్కువగా నమోదవుతుండటంతో జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి వ్యక్తి ప్రతిరోజు దాహం కాకున్నా ఎక్కువగా నీరు తాగాలని, ఒక ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ పౌడర్‌ని ఒక లీటర్ నీటిలో కలిపి అవసరమైనంతవరకు తాగాలన్నారు. దాహం అయినచో కొబ్బరి నీళ్లు, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ లేదా లస్సి, ఫ్రూట్ జ్యూస్ తాగాలన్నారు. బయటికి ప్రయాణం చేసినచో తప్పనిసరిగా వాటర్ బాటిల్‌ని వెంట తీసుకెళ్లాలని, కాలానుగుణంగా అందుబాటులో ఉండే పండ్లు ,కూరగాయలు తినాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వాటర్ మిలన్ , మస్క్ మిలన్ ,ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ తదితర వాటిని తీసుకోవాలన్నారు. అవసరమైతేనే పనులు ఉంటేనే బయటికి వెళ్లాలని, అదేవిధంగా సాధ్యమైనంత వరకు ఉదయం, సాయంత్రం బయటికి వెళ్లాలన్నారు. బయటికి వెళ్లేటప్పుడు టోపీ పెట్టుకొని , లేదా టవల్ తో తలపాగా ధరించి వెళ్లాలి లేదా గొడుగు వెంట తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా తప్పనిసరి అయితేనే బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు లేదా బూట్లు ధరించాలన్నారు. ఏ వ్యక్తికైనా వడదెబ్బ లక్షణాలు ఉన్నచో సాధ్యమైనంత తొందరగా దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స చేసుకోవాలని సూచించారు.

పోలీస్ ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు



జోగులాంబగద్వాల : జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా సోమవారం వివిధ సమస్యల పై వచ్చిన 06 ప్రజా ఫిర్యాదులను ఎస్పీ రితిరాజ్ స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ భార్య భర్తల మధ్య వచ్చే చిన్న చిన్న సమస్యలకు సంబంధించిన ఫిర్యా దులను సునితమైనవిగా భావించి వారిని ఫ్యామిలీ కౌన్సిలింగ్‌కు పంపి కౌన్సిలింగ్ చేయాలని ఎస్పీ పో లీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడుతూ అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్‌లలో ఇప్పటికే ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్క రించడం, బాధితులకు న్యా యం చేయడంలో వేగంగా చర్యలు తీసుకో వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఫిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచి ంచారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భర్త వేదింపులకు సంబంధించి ఒకటి, కూతురు/ కుమా రుడు ఆత్మహత్యాలపై అనుమానాలకు సంబంధించి రెండు, మిస్సింగ్ కేసుకు సంబంధించి ఒకటి, గొడవలకు సంబంధించి ఒకటి, ఇతర అంశాలకు సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

• జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు



గట్టు : మండలంలోని దిగంబర స్వామి జాతర సందర్భంగా గత 11 రోజులుగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రికెట్ జట్లకు బహుమతులను గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 రోజుల ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించినటువంటి క్రికెట్ నిర్వహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మొదటి బహుమతి దాత బాసు శ్యామల హనుమంతు నాయుడు రూ. 40000 గెలుపొందిన వారు నోబెల్ కింగ్స్ , రెండో బహుమతి దాత రూపవతి కిష్టప్ప రూ.20000 వేలు గెలుపొందిన వారు శివాజీ కింగ్స్ మూడవ బహుమతి ధాత బాసు నాయుడు రూ.10000 వేలు గెలుపొందిన వారు పంచముఖి బ్రిక్స్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు,ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప , బాసు నాయుడు, బాసు గోపాల్,పటేల్ రాజు,పొగాకు నాయుడు, వీర రెడ్డి , ఈరన్న, బుగ్గల్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జోగులాంబ గద్వాల : జాతీయ సంత్ కబీర్ , నేషనల్ హ్యాండ్లూమ్ అవార్డు 2023 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం, చేనేత జౌళి శాఖ దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి గోవిందయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ, డిజైన్ లో నైపుణ్యం కనబరిచిన వారు, చేనేత రంగంలో విశిష్ట సేవలందించిన చేనేత కళాకారులకు ప్రతిష్టాత్మక సంత్ కబీర్ , నేషనల్ హ్యాండ్లూమ్ అవార్డు-2023 ఇవ్వబడునని, ఆసక్తి కల అభ్యర్థులు మే, 20 లోపు ఆఫీస్ వెబ్సైట్ www.handlooms.nic.in లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తును హైదరాబాదులోని వీవర్స్ సర్వీస్ సెంటర్ B1 , B 2లో మూడు ప్రతులను అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం : కలెక్టర్



జోగులాంబ గద్వాల : పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర అతి కీలకమైనదని, తమ విధులను సమర్థవంతంగా పూర్తి బాధ్యతతో నిర్వహించాలని, ఈవీఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి మాట్లాడుతూ సెక్టోరల్ అధికారుల బాధ్యతలు చాలా కీలకమని, నిబద్ధతతో సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు. సెక్టోరల్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఈవీఎం, వీవీ ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీ వీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండరాదని, ఏమైనా తప్పులు జరిగితే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల మాక్ పోల్, ఈవీఎం , వీ వీ ప్యాట్‌లను ఎలా అనుసంధానం చేయాలనే విషయాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వీ వీ ప్యాట్లపై మాక్‌పోల్ నిర్వహించే విదానాన్ని పరిశీ లిం చారు. కార్యక్రమంలో డీఆర్డీ ఓ నర్సింగరావు, ఆర్డీఓ రామ చందర్,ఎన్నికల విభాగంపర్యవేక్షకుడు నరేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం ఇండోర్ స్టేడియంలో, వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇండోర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్, క్రీడాకారులతో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి కలిసి మాట్లాడారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రైతులు, వర్తక వ్యాపారస్తుల, హమాలీ లను, కలిసి మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ దగ్గర దౌలత్ టి స్టాల్ వద్ద ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి టి ను వడ పోచారు. అక్కడ టీ తాగడానికి వచ్చిన ఉద్యోగస్తులకు ప్రజలతో మమేకమై త్వరలో జరగబోయే పార్ల మెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఈ పదేళ్లపాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు 24 గంటల కరెంటు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడం జరిగిందని, రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రతి చివరి ఆయకట్టుకు సాగు నీరందించడం జరిగిందన్నారు. రైతుల కోసం అహర్నిశలు శ్రమించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసేలా తెలంగాణ రైతాంగం పండి ంచిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, ప్రస్తు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రైతులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పంటలు ఎండిపోతున్నాయి. సరైన నీళ్లు, కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను రైతులు ఎదు ర్కొనే పరిస్థితి మనకు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల నిజానికి వంద రోజుల అబద్దానికి జరుగుతున్న ఈ యుద్ధంలో తెలంగాణ సంక్షేమ కోసం కృషి చేస్తున్న నాయకుడు కేసీఆర్‌తో కలిసి ప్రయాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలో అమలు చేస్తామని, అసెంబ్లీ ఎన్నికల ముందు మోస పూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేసినట్లు పేర్కొన్నారు. వంద రోజుల్లోనే రైతులకు డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పారని, కానీ ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదని, రైతుబంధు కూడా రైతుల ఖాతాలో జమ చేయలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు కొత్తగా ఆగస్టు 15 లోపు రైతులకు 2లక్ష రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ పైన ఒట్టు వేస్తూ ఏ ఊరికి వెళ్తే ఆ ఊరిలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం దేవుళ్ల పైన ఒట్టు వేస్తూ ప్రజలకు రైతులకు మరొక్కసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం పేర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని రైతులు, ప్రజలు గమనించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే మరొక్కసారి 50 ఏళ్ల పాలన మళ్లీ పూర్వ పాలన రాబోతుందని ఎద్దేవాచేశారు. కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ నిర్మాణానికి సాధ్యం కావాలంటే పార్లమెంటులో మీ గొంతుగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. త్వరలో జరగబోయే మే 13న పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఇంతియాజ్, గద్వాల మునిసిపాలిటీ వైఎస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు దౌలు, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



ధరూర్ : రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గంలో కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దర్శించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బాగంగా కేటీదొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి కి ప్రజాప్రతినిధులు నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ లో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలు పదేళ్ల తెలంగాణ పాలనాల్లో కేసీఆర్ నాయకత్వంలో సాధ్యమైందన్నారు. అనేకమైన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. గతంలో ఈ ప్రాంతంలోని రైతులు జీవనోపాధి కోసం కర్ణాటక, మహారాష్ట్ర , తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా పరిస్థితి ఉండేదని, బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు 24 గంటల కరెంటు సాగునీరందించి , ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. రైతులకు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రూ.15000 ఇస్తామని ఇయ్యలేదని, వరికి సబ్సిడీ రూ.500 లు ఇయ్యలేదని, రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఇంతవరకు చేయలేదన్నారు. రైతులు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి కేసీఆర్ గారు బలపరిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని కోరారు. కేసీఆర్ పాలనలో గురుకులాల సంక్షేమం కోసం కేసీఆర్ సహకారంతో కార్యదర్శిగా పనిచేసే పది లక్షల మంది విద్యార్థులు భవిష్యత్‌ను తీర్చిదిద్దడం జరిగిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అన్నారు. భవిష్యత్తులో మీ పిల్లలు కూడా ఇదేవిధంగా మంచి ఉన్నత స్థాయికి స్థాయికి ఎదిగే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ప్రలోభాలు పెట్టడం జరిగిందని, వాటన్నిటిని కాదని కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ ఆశీస్సులతో పోటీ చేయడం జరుగుతుందని, మీరందరూ ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తే నాగర్ కర్నూల్ లో గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి మీ తరఫున ప్రశ్నించే గొంతుగా నిలబడి గద్వాల నియోజకవర్గంలో ప్రపంచ చిత్రపటంలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని అన్నారు. విద్యారంగం అభివృద్ధికి రైతుల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధిక కృషి చేస్తానన్నారు. మే 13వ తేదీన జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, సత్యం రెడ్డి, శ్రీధర్ గౌడ్, చక్రధర్ రావు, ఎంపీపీలు మనోరమ్మ, ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జెడ్పీటీసీ లు రాజశేఖర్,పద్మ వెంకటేశ్వర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుంద, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండిపోతున్న హరితహారం మొక్కలు..

ఉండవల్లి : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామపంచాయతీకి పదివేల మొక్కలకు తగ్గకుండా హరితహారం కింద మొక్కలు నాటాలని ప్రతి సంవత్సరం జూన్ నెలలో ప్రభుత్వ ఉన్నత అధి కారుల ఆదేశాల మేరకు.. మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చు ట్టారు. అప్పటి ప్రభుత్వ ఆదేశాల మేరకు.. 8 విడుతలుగా హరితహారం కింద ప్రభు త్వం మొక్కలు నాటింది. వాటికి నీళ్ల పోయడంలో మండల స్థాయి అధికా రులు పర్యవేక్షణ లేకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. వా రంలో మంగళవారం, శుక్రవారం రెండు పర్యాయాలు ట్యాంకర్ల ద్వారా మొక్క లకు నీళ్ల అందించాల్సి ఉంది. గ్రామాల్లో నీటి సమస్య ప్రభావంతో నీళ్ల పట్టుకునే దుస్థితికి ఇబ్బంది కలుగుతుంది.గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం మూలంగా వేసిన మొక్కలు బతికేందుకు వీలు లేకుం డా పోయింది. మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఇదే దుస్థితి కొనసాగుతుంది.



తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

• ఎంపీపీ విజయ్ కుమార్

గట్టు : ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ విజయకుమార్ అన్నారు. గట్టు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీపీ మాట్లాడుతూ వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదేనని అన్నారు . అంతేకాకుండా వేసవికాలం తీవ్రంగా ఉన్నందున తాగునీటి సమస్య ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కనుక పాత బోర్లు చేతి పంపులు వాటిని రిపేర్ చేయించాలన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ కూలీలు ఎండలు తీవ్రంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . పంచా యతీ కార్యదర్శులు ప్రతిరోజు తప్పనిసరిగా గ్రామాలకు వెళ్లాలని సూచి ంచారు. ఆయనతో పాటు ఎంపీడీవో చెన్నై సీడీపీఓ కమలాదేవి వైస్ ఎంపీపీ సుమతి రామాంజనేయులు , పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేష్ , పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ఉండవల్లి : రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు ఎన్నికల విధులు ఉన్నందున మండల ప్రగతి పై సమీక్షించడం వీలుకాదని గౌరవ మండల పరిషత్ అధ్యక్షులు కోట్ల అశోక్ రెడ్డి రద్దు చేసినట్లు మండల పరిషత్ సూపరింటెంట్ రామకృష్ణకు తెలిపారు. సోమవారం మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం జరగాల్సి ఉంది. ఇట్టి సమావేశానికి మండల స్థాయి అధికారులు ఎన్నికల్లో విధుల్లో ఉండడంతో సమస్యల పై పూర్తిగా పరిష్కరించుకొని పరిస్థితి ఏర్పడడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు రామకృష్ణ తెలిపారు. ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు వచ్చిన మండల స్థాయి అధికారులు వలన సమావేశం నిర్వహించని పరిస్థితి ఏర్పడింది. తదుపరి సమావేశాన్ని అధ్యక్షుల వారి ఆమోదంతో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

ఘనంగా టీజేఎస ఆవిర్భావ దినోత్సవం

జోగులాంబ గద్వాల : తెలంగాణ జన సమితి పార్టీ 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులంబ జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ కార్యాలయం పార్టీ జెండా ఎగురవేసి అనంతరం టీజేఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సభండ ప్రజల పక్షాననిలబడి పోరాటం చేసే తెలంగాణ జన సమితి ఏకైక పార్టీ అని, గత 5 సంవత్సరాలుగా తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ధనమే కేంద్రంగా జరుగుతున్న నేటి రాజకీయాల్లో తెలంగాణ జన సమితి మాత్రం ప్రజలతో మమేకమై, ప్రజల సమస్యలను నిరంతరం రాజకీయ ఎజెండా మీద నీలపగలిగిందని. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మీద అవిశ్రాంత పోరాటం చేసి.. భూనిర్వాసితుల పక్షాన పోరాడి వారికి ధైర్యంగా జన సమితి నిలబడిందన్నారు. ప్రజలు ఎదర్కొన్న అనేక సమస్యల మీద స్పందించి, వాటిని రాజకీయ ఎజెండా మీద నిలపడంలో జన సమితి ప్రధాన పాత్ర వహించిందన్నారు. ప్రత్యేకంగా నిరుద్యోగ సమస్య పై లోతుగా అధ్యయనం చేసి అనేక సదస్సులు నిర్వహించి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఎజెండా మీద నిలిపిందని తెలిపారు.. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడగల ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి మాత్రమే నని తమ స్వార్థం కోసం పార్టీ పేరు మార్చుకున్నవారు అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తరువాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ సెంట్ మెంట్ తో బతకాలని చూస్తున్నా రన్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో పైసల రాజకీయాలను అధిగమించి ప్రజా స్వామిక రాజకీయాలను ఎజెండా మీదికి తెచ్చేందుకు పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు అలంపూర్ ఇంచార్జి ఆర్ రామ్మోహన్, వీరభద్రప్ప , యువజన నాయకులు భాష నందిన్నె వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

